**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ అంశములపై నిర్ణయము కొరకు ది.17-03-2011 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము
విజయవాడ, తేది.16-03-2011

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ

1/39- ది.4-03-2011న జరిగిన తీర్మానములను ధృవపరచుట గురించి.

2/40- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 15.5 K.M. పొడవుగల BRTS కారిడార్ ఏర్పాటు చేయబడుచున్నందున సదరు కారిడార్ ఆనుకొని ఉన్న ప్రాంతములు / స్థలములు అభివృద్ధి చెందుచున్నందున, కార్పోరేషన్ దానికి తగినట్లుగా మౌళిక సదుపాయములు కల్పించవలసిన అవసరము ఉన్నందున, ప్రభుత్వ ఉత్తర్వులు నెం.678 M.A. తేది 7.9.2007 నందలి రూలు 16 ప్రకారం BRTS కారిడార్ ఆనుకొని ఉన్న స్థలములు / ప్రాంతములు పై ప్రత్యేక ఫీజు, ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వము నిర్ణయించిన రేట్లు విధించవచ్చును. కావున BRTS Infrastructure Impact Fee నిర్ణయించుట కొరకు, సదరు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ఆమోదంతో ప్రభుత్వం వారికి పంపవలసి ఉన్నది. మరియు BRTS కారిడార్ ఆనుకొని యున్న స్థలములు మాస్టరు ప్లాను నందు కొంత ప్రాంతము నివాస ప్రాంతముగా కొంత భాగము వాణిజ్య ప్రాంతముగా ఉన్నది. సదరు ప్రాంతమునందు భవిష్యత్తులో రాబోవు భవనములు మరియు వాటి వినియోగము దృష్టిలో వుంచుకొని సదరు ప్రాంతమున మాస్టరు ప్లాను నందు 'బహుళ ఉపయోగ' ప్రాంతముగా మార్చుటకు VGTM UDA వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

కావున BRTS కారిడార్ ఆనుకొని ఉన్న 200 అడుగుల వెడల్పున ఉన్న స్థలములు నందు నిర్మించబోవు భవనముల పై BRTS Infrastructure Impact Fee విధించుటకు మరియు ల్యాండ్ యూజ్ మార్పుచేయుటకు పై ప్రతిపాదనను ప్రభుత్వం వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదం కొరకు వుంచడమైనది. (ఆర్.సి.జి1-177551 / 2010)

3/41- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో డోర్ నెంబర్లు క్రమ పద్దతిలో లేనందున నగరంలోని డోర్ నెంబర్లు అన్నియు క్రమపద్దతిలో వేయుటకు మరియు యుటిలిటీ మ్యాప్ రూపొందించుటకు ప్రతిపాదించడమైనది. ఇందుపై డోర్ నెంబర్లు మరియు యుటిలిటీ మ్యాప్ రూపొందించుటకు వర్క్‌ను M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్, మచిలీపట్టణం వారికి పైలట్ ప్రాజెక్ట్ క్రింద 59వ లొకాలిటీలో కేవలము డోర్ నెంబర్లు ప్రతిపాదించుటకు మరియు సర్వే కొరకు ఒక్కొక్క అస్తికి రూ.29/- చెల్లించు పద్దతిపై చేయుటకు వర్క్ ఆర్డర్ జారీచేయబడినది. సదరు M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్, మచిలీపట్టణం వారు పైలట్ ప్రాజెక్ట్ క్రింద 59వ లొకాలిటీలో వర్క్ ఆర్డర్‌లోని నియమ నిభంధనల ప్రకారం సంతృప్తికరంగా పూర్తి చేసివున్నారు.

విజయవాడ నగరంలోని మిగిలిన 149 లొకాలిటీలో కూడా సర్వే జరిపి డోర్ నెంబర్లు వేయుటతో బాటు యుటిలిటీ మ్యాప్ రూపొందించుటకు ప్రతిపాదించి R.F.P. (Request for Proposal) కొరకు ప్రకటన జారీచేయడమైనది. దీనిపై ఈ క్రింద తెలిపిన రెండు సంస్థల వారు టెండర్స్ దాఖలు చేయడమైనది.

1. M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్, మచిలీపట్టణం
2. టెక్నో సాఫ్ట్ సొల్యూషన్స్, హైదరాబాద్.

సదరు టెండర్స్ పరిశీలించి నివేధిక యిచ్చుటకు ఎవాల్యుయేషన్ కమిటీగా చీఫ్‌ఇంజనీర్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ), అధనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) మరియు సిటీప్లానర్‌లతో కమిటీ వేయడమైనది.

కమిటీ వారు సదరు టెండర్స్ టెక్నికల్ బిడ్స్ పరిశీలించి M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, మచిలీపట్టణం వారి టెక్నికల్ బిడ్డును ఆమోదించి యున్నారు. ఫైనాన్షియల్ బిడ్స్ పరిశీలించిన ఎవాల్యుయేషన్ కమిటీ (ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ), అధనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) మరియు సిటీప్లానర్) వారు రెండు సంస్థలు సమర్పించిన వాటిని పరిశీలించగా రెండు సంస్థలవారు ఈ క్రింద తెలిపిన

విధంగా రేట్స్ కోట్ చేసియున్నారు.

| Sl. No. | Name of the Firm | Quantity | Unit Rate (Rs.) | Total Amount (Rs.) |
|---|---|---|---|---|
| 1. | M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్, మచిలీపట్టణం. | 2,00,000 ప్రోపర్టీస్ | 50.50 | 1,10,00,000 |
| 2. | M/s. టెక్నోసాఫ్ట్ సొల్యూషన్స్, హైదరాబాద్ | 2,00,000 ప్రోపర్టీస్ | 62.00 | 1,24,00,000 |

పై నివేధిక ప్రకారం M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వారు తక్కువ రేటుకి అనగా ఒక్కొక్క దానికి రూ.50-50లు కోట్ చేసినారు. కమిటీ వారు M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వారిని సంప్రదింపులకు పిలుచుటకు ప్రతిపాదించుచూ నివేధిక ఇచ్చివున్నారు. M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వారిని ది.28.2.2011న సంప్రదింపులకు పిలిచి, ఒక్కొక్క ప్రోపర్టీకి రేటు రూ.48/-లుగా కోరగా M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వారు సదరు రేటుకు అంగీకరించివున్నారు. కమిటీ నివేధిక ఆమోదించడమైనది.

కావున విజయవాడ నగరంలోని మిగిలిన 149 లొకాలిటీలలోని డోర్ నెంబర్స్ క్రమ పద్దతిలో వేయుటకు యుటిలిటీ మ్యాప్ రూపొందించుటకు ఒక్కొక్క ప్రోపర్టీకి రూ.48/-లు రేటు చొప్పున చెల్లించుటకు మొత్తం రెండు లక్షల ప్రోపర్టీల వర్క్‌నకు M/s. CADD ఇన్ఫో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వారి సమర్పించిన టెండర్స్ ఆమోదించుట పై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-23123/04)

4/42- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పటమట ఏరియాలోని నిర్మలా కాన్వెంట్ రోడ్డు వెడల్పు 43 అడుగుల నుండి 80 అడుగుల వెడల్పు ఉన్నందున ప్రస్తుత ట్రాఫిక్ అవసరములకు సరిపోనందున, సదరు రోడ్డును జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం 80'-0'' వెడల్పు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేసి, స్థల యజమానులతో అంగీకారం కొరకు మీటింగు ఏర్పాటు చేయగా, వారి కోరిక మేరకు 70 అడుగులకు వెడల్పు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేసి, భూమి మీద తదనుగుణముగా మార్కింగ్ ఇచ్చుట జరిగినది. సదరు ప్రతిపాదనలు ప్రకారం రోడ్డు వెడల్పులోకి వచ్చు స్థలములు, బిల్డింగ్‌లు వివరములు ఈ దిగువ తెలుపడమైనది.

| 70 అడుగుల వెడల్పు పరిధిలోనికి వచ్చినవి | సంఖ్య |
|---|---|
| ఖాళీ స్థలములు మాత్రమే | 12 |
| స్థలము మరియు భవనములు | 15 |
| రోడ్డు పొడవు | 1Km |

పై తెలిపిన రోడ్డు వెడల్పు పరిధిలో వచ్చిన స్థల యజమానులకు టి.డి.ఆర్ బాండ్ ఇచ్చుటకు మరియు 50 శాతం పైగా భవనములు నష్టపోవు వారికి JNNURM పథకము క్రింద ఇల్లు మరియు కట్టడమునకు నష్ట పరిహారము చెల్లించు విషయమై కౌన్సిల్ వారి ఆమోదం కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.జి2-17564 / 99)

5/43- శ్రీ మల్లాది విష్ణు గారు, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ వారు ది.19-2-2011 గల లేఖలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి చితాబస్మం యాత్రను ది.1-2-2011 న స్వీకరించి చితాబస్మాన్ని ప్రజల సందర్శనార్ధం పోలీసు కంట్రోల్ రూమ్ ఎదురుగా ఉన్న మునిసిపల్ పార్కు నందు వుంచడమైనదని, కో ఆర్డినేషన్ కమిటీ, డా.బి.ఆర్.అంబేద్కర్ వారి చితాబస్మాన్ని వుంచిన స్థలంలో స్మారక స్థూపం నిర్మించుటకు అనుమతించవలసినదిగా కోరినందున, వారు కోరిన విధంగా అనుమతించవలసినదిగా కోరివున్నారు.

యిందుపై తెలియచేయునది సదరు స్థలము పోలీస్ కంట్రోల్‌రూమ్ ఎదురు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రక్కన వున్న విజయవాడ నగరపాలక సంస్థ పార్కు నందు ఉన్నది. పార్కు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే నిర్వహించబడుచున్నది.

కావున డా.బి.ఆర్.అంబేద్కర్ గారి చితాబస్మాన్ని వుంచిన పార్కు స్థలము నందు స్మారక స్థూపం నిర్మించుటకు, డా.బి.ఆర్.అంబేద్కర్ కో ఆర్డినేషన్ కమిటీ వారికి పోలీస్ కంట్రోల్‌రూమ్ ఎదురు, పై ఓవర్ బ్రిడ్జి ప్రక్కన విజయవాడ నగరపాలక సంస్థ పార్కు స్థలంలో అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.జి1-110731/11)

6/44- విజయవాడ అర్బన్ మండల తహశీల్దారు వారు ది.7.3.2011న గల తమ లేఖ నెం.Rc.B/257/2010 నందు విజయవాడ నగర పరిధిలో వివిధ ప్రాంతములలో గల ఆక్రమణ స్థలములను క్రమబద్దీకరించుటకు గాను రిమార్కులు కోరియున్నారు.

అందుపై టౌన్ సర్వేయరు గారు ది.9.3.2011న గల తమ రిమార్కులను తెలియచేసినారు.

| వ. నెం. | ఆక్రమణల వరుస సంఖ్య | స్థల వివరము | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | 1 to 6, 8 to 10, 12, 14, 18, 20 to 22, 24 to 28, 30 to 34, 41, 43, 48 to 52, 57 to 60, 63 to 65 and 68 | సర్కారు పోరంబోకు (NTS No.884 of Ward No.11, Block No.14, & N.T.S.No.336/A1 of Ward No.11, Block No.10) | విజయవాడ నగరపాలక సంస్థ నుండి అభ్యంతరము లేదు. |
| 2. | 11, 13, 15, 16, 19, 23, 29, 40, 42 & 46 | పురావస్తు శాఖకు చెందిన స్థలము (NTS No.536/A2 of Ward No.11, Block No.10) | సదరు స్థలము పురావస్తు శాఖకు చెందినందున క్రమబద్దీకరించుటకు అవకాశము లేదు. |
| 3. | 17 and 45 | రోడ్డు పోరంబోకు (VMC) (NTS No.878 of Ward No.11 of lock No.14) | ఈ స్థలము రోడ్డుగా యున్నందున క్రమబద్దీకరించుటకు అవకాశము లేదు. |
| 4. | 69 to 71 | మున్సిపల్ స్థలము (NTS No.668 and 681 of Ward No.11, Block No.11) | విజయవాడ నగరపాలక సంస్థ నుండి అభ్యంతరము లేదు. |
| 5. | 35 to 39, 44, 47, 53 to 56, 61, 62, 66 and 67 | ప్రైవేటు స్థలము (NTS No.804/2 of Ward No.9, Block No.19) | ఇది ప్రైవేటు స్థలమై యున్నందున అక్రమణ క్రమబద్దీకరించుటకు అవకాశం లేదు. |

కావున పై అక్రమణల క్రమబద్దీకరించు విషయమై తహశీల్దారు వారికి పై విధముగా నివేధిక పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరడమైనది.
(ఆర్.సి.జి2-112472 / 11)

7/45- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సూపరింటెండింగ్ యింజనీరు, ఏ.పి. ట్రాన్స్‌కో, విజయవాడ 33/11 కె.వి.సబ్ స్టేషన్ల నిర్మాణము కొరకు ఈ క్రింద తెలిపిన ప్రాంతములలో స్థలములు కేటాయించబడినవి.

| వరుస సంఖ్య | సబ్ స్టేషన్ కొరకు ప్రతిపాదించిన స్థలము | సబ్ స్టేషన్ కొరకు విజయవాడ నగరపాలక సంస్థచే గుర్తింపబడిన స్థలము | స్థల విస్తీర్ణము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | మొగల్రాజపురం | రెవెన్యూ వార్డు నెం.11 బ్లాకు నెం.4 ఎన్.టి.ఎస్.నెం.94 మొగల్రాజపురం ఏరియా | 918-00 చ.గ. | సర్దుబాటు చేయబడిన ఎలక్ట్రికల్ బిల్లు రూ.1,28,52,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | మధురానగర్ | మధురా టైర్స్ కంపెనీ దగ్గర, మధురానగర్ | 1104-00 చ.గ. | JNNURM పథకము క్రింద పునరావాసము కొరకు 18 మంది ఆక్రమణదారులకు కేటాయింపబడిన మొత్తము రూ.1,00,00,000/- |
| 3 | పటమట లంక | ఎన్.ఎస్.ఎమ్.స్కూలు దగ్గర, దర్శిపేట, పటమట | 710-00 చ.గ. | కేటాయించుటకు సిద్ధముగా ఉన్నది. |
| 4 | పాయకాపురం | పాయకాపురం పోలీసు స్టేషన్ దగ్గర | 750-00 చ.గ. | స్థలము కేటాయించబడినది. |

మిగిలిన ఈ క్రింద తెలుపబడిన 6 స్థలములు కేటాయించవలసియున్నవి.

| వరుస సంఖ్య | సబ్ స్టేషన్ కొరకు ప్రతిపాదించిన స్థలము | సబ్ స్టేషన్ కొరకు విజయవాడ నగరపాలక సంస్థచే గుర్తింపబడిన స్థలము | స్థల విస్తీర్ణము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | భారతీనగర్ | శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, పంటకాలువ L.P.No.87/32, ఆర్.ఎస్.నెం.383/3B (P) & 383/2B | 535-80 చ.మీ. | అప్రూవ్డ్ లే-అవుట్ యొక్క రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్ |
| 2 | లోటస్ ల్యాండు మార్కు | లోటస్ ల్యాండ్ మార్కు నందు ఖాళీ స్థలము, L.P.No.4/2006 | 0-02 సెంట్లు | అప్రూవ్డ్ లే-అవుట్ యొక్క రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్ |
| 3 | న్యూ రాజరాజేశ్వరీపేట | న్యూ రాజరాజేశ్వరీపేట నందు ఖాళీ స్థలము, L.P.No.1/2001 | 1200-00 చ.మీ. | అప్రూవ్డ్ లే-అవుట్ యొక్క రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్ |
| 4 | కొత్తవంతెన సెంటరు | ఏలూరు కాలువ ప్రక్కన, క్రొత్తవంతెన సెంటరు, దుర్గాపురం | 1200-00 చ.మీ. | యిరిగేషన్ డిపార్టుమెంటు వారి స్థలము కేటాయించుటకు పి.ఎమ్.సి. వారికి అభ్యంతరము లేదు. |
| 5 | గులాబితోట | ఏలూరు కాలువ ప్రక్కన శ్రీ సాయిబాబా వీధి వద్ద | 1200-00 చ.మీ. | యిరిగేషన్ స్థలము ZDP రోడ్డు నందు ఉన్నది. |
| 6 | బృందావన్ కాలని | బందరు కెనాల్‌కి ఎడమ ప్రక్క గట్టు | 880-00 చ.మీ. | ZDP రోడ్డును మినహాయించి యిరిగేషన్ స్థలమును బదలాయించుటకు తాహశీల్దారు (అర్బన్) వారిని కోరబడినది. |

పైన చెప్పబడిన 4 స్థలములను ఎ.పి. ట్రాన్స్‌కో వారికి కేటాయించి ఉన్నందున మరియు యిప్పటికే దాదాపు రూ.50 కోట్ల విలువైన స్థలములు నగరము నందలి వివిధ ప్రాంతములలో సబ్-స్టేషన్ల కొరకు కేటాయించి యున్నందున అందుకు ప్రత్యామ్నాయముగా నగరపాలక సంస్థకు 20 ఎకరములను కేటాయించవలసినదిగా జిల్లా కలెక్టరు, కృష్ణా వారిని కోరగా కలెక్టరు గారు, సూపరింటెండింగ్ యింజనీరు,

ట్రాన్స్‌కో, విజయవాడ వారికి గుణదలలో ఉన్న 20 ఎకరములు, నగరపాలక సంస్థకు కేటాయించుటకు తమ సమ్మతిని తెలియచేయవలసినదిగా కోరియున్నారు. మరియు CMD, APSPDCL, తిరుపతి వారు వారి లేఖ నెం.GGM/PRO/DE/PROJ/ADE-P3/D No.854/10, తేది: 25-6-2010 నందు నగరపాలక సంస్థ వారికి ప్రత్యామ్నాయముగా బదలాయించుటకు అనువైన స్థలమును గుర్తించవలసినదిగా SE, APSPDCL, Vijayawada వారిని కోరియున్నారు. సదరు లేఖ ప్రకారము నగరపాలక సంస్థ అధికారులు మరియు ఏ.పి.ట్రాన్స్‌కో అధికారులు కలిసి, పరిశీలించి గుణదలలో ఉన్న పాత మరియు పాడైపోయిన భవనములను స్థానములో 5 ఎకరముల స్థలము అందుబాటులో ఉందని గుర్తించినారు.

ది.9-3-2011 గల ఈ కార్యాలయపు డి.ఓ.లేఖ నందు 20 ఎకరములు గానీ లేదా కనీసం 5 ఎకరములు గానీ విజయవాడ నగరపాలక సంస్థకు యివ్వవలసినసిగా వైస్ ఛైర్మేన్ & మేనేజింగ్ డైరక్టరు, APSPDCL, హైదరాబాద్ వారిని కోరడమైనది.

కావున, గుణదలలో నిరుపయోగముగా వున్న సదరు 5 ఎకరముల స్థలమును ఎ.పి. ట్రాన్స్‌కో నుండి విజయవాడ నగరపాలక సంస్థకు భూ బదలాయింపు చేసిన యెడల మిగిలిన 6 స్థలములను ప్రస్తుతం అమలులో వున్న ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సబ్‌స్టేషన్స్ కొరకు ఏ.పి.ట్రాన్స్‌కో వారికి యిచ్చుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ ఉంచిన ఆఫీసు నోటును చదవడమైనది.
(ఆర్.సి.జి2-101546/2009)

8/46- విజయవాడ నగరం పాయకాపురం పరిధిలో గల పాకిస్థాన్ కాలనీ ఏరియా నందలి ఆక్రమణలు క్రమబద్ధీకరించు విషయమై విజయవాడ అర్బన్ తాహాశీల్దారు వారి లేఖ ఆర్‌సి.బి-257/2010 ననుసరించి సదరు పాకిస్తాన్ కాలని నందలి ఆక్రమణలు క్రమబద్ధీకరించుటకు నిరంభ్యంతరము తెలియచేయుటకుగాను ముందుగా టౌన్ సర్వేయరు గారి రిమార్కులు కోరడమైనది. అందుపై టౌన్ సర్వేయరు గారు సదరు పాకిస్తాన్ కాలని ఏరియా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ రికార్డుల ప్రకారము ఆర్.ఎస్.నెం.12, 48/1B, 8 మరియు 81 మొ.గు సర్వే నంబర్లుగా ఉండి ది.17-1-86 గల అవార్డు నెం.1/86 ప్రకారము విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ స్థలముగా యున్నదని తెలిపియున్నారు.

తదుపరి, పాయకాపురం ఏరియా నందలి ఆర్ఎస్.నెం.80 లో గల య.5.36 సెంట్ల స్థలము (బర్మాకాలని ప్రాంతము) గతములో స్లమ్ నివాసితుల కొరకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిచే ఎక్వైరు చేయబడినది. రెవెన్యూ శాఖ అధికారులు ఆ స్థలములో బర్మాదేశపు కాంధిశీకుల కొరకు కేటాయింపు పత్రములు జారీచేసియున్నారు. హౌసింగ్ కార్పోరేషన్ వారు సదరు లబ్ధిదారులకు యిళ్లు నిర్మించియున్నారు. ప్రస్తుతము ఆయా లబ్ధిదారులు వారియొక్క యిళ్ల స్థలములు క్రమబద్ధీకరించవలసినదిగా కోరుచున్నారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ యాక్టు-1955 నందలి సెక్షన్-148(1) ప్రకారము ఏదేని మునిసిపల్ ఆస్తులు అమ్ముటకు, అద్దెలకు యిచ్చుటకు లేదా బదాలాయించుటకుగాను కార్పోరేషన్ మరియు గవర్నమెంటు వారి అనుమతి తప్పనిసరియై ఉన్నది. అందుపై సదరు పాకిస్థాన్ కాలని ఏరియా నందలి మొత్తము 59 ఆక్రమణలు మరియు బర్మాకాలని నందులి రమారమి 62 ఆక్రమణలు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.166 (రెవెన్యూ), తేది: 16-2-2008 ననుసరించి క్రమబద్ధీకరించుటకుగాను తగు నిర్ణయము కొరకు అనుమతించుటకు ముందుగా కౌన్సిల్ వారి చర్చనీయాంశమునకు ఉంచడమైనది.
(ఆర్‌సి.జి1-11035 / 75)

9/47- 13వ ఆర్థిక మండలి నిధుల సహాయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు, స్పందన మరియు అగ్ని మాపక సేవా సంస్థ, హైదరాబాద్ వారు అగ్ని ప్రమాద నివారణ మరియు ఉపశమనముల ప్రణాళిక తయారు చేయడమైనది. (విజయవాడలో 5 కొత్త అగ్నిమాపక కేంద్రములు ప్రారంభించుట కొరకు)

2. అగ్ని ప్రమాద నివారణ విభాగం, వి. యం.సి.వారు మరియొక చర్య ప్రణాళిక, 2011-12 నుండి 2014-15 తయారుచేయడమైనది. జిల్లా అగ్నిమాపక అధికారి, కృష్ణాజిల్లా విజయవాడ, మరియు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగపు సంప్రదింపుల ద్వారా విజయవాడలోని 5 కొత్త అగ్నిమాపక కేంద్రములు (1.జక్కంపూడి, 2.గుణదల, 3.భవానీపురం, 4.సత్యనారాయణపురం, 5.బెంజ్‌సర్కిల్) స్థాపన కొరకు స్థలమును గుర్తించుట జరుగుచున్నది.

3. దీని నిమిత్తమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు, స్పందన మరియు అగ్ని మాపక సేవా సంస్థ, హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ వారి డి.ఓ.లేఖ నెం.8891/B1/2010, తేది:04-03-2011 చే పంపించబడిన అగ్ని ప్రమాద ఉపశమన ప్రణాళికను అనగా నగరపాలక సంస్థ యందు ఉన్న ఫైర్

ప్రివేన్షన్ వింగ్‌కు రూ.89,70,000/- (2011- 2014 సంవత్సరములకు) మరియు విజయవాడ నగరము నందు రూ.10,43,39,000/-లతో క్రొత్తగా ఏర్పరచు ఐదు ఫైర్ స్టేషన్‌లకు, పరికరములు, వాహనములు 13వ ఆర్ధిక మండలి నిధులతో కొనుగోలు చేయుటకుగాను కౌన్సిల్ వారి నిర్ణయమునకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి నెం.63/ యఫ్.పి.డబ్యు/ వి.యం.సి/2011)

10/48- విజయవాడ నగరములో రోజుకు 500 మెట్రిక్ టన్నుల మునిసిపల్ చెత్త ఉత్పన్నమగుచున్నది. ఇందులో సుమారు 20 నుంచి 25 టన్నుల ప్లాస్టిక్ మరియు సంబందిత వ్యర్థ పదార్థములు వచ్చుచున్నవి. ఈ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థములు పర్యావరణమునకు హానికరము మరియు నేలలో సహజసిద్ధముగా కలిసిపోవుటకు కొన్ని వందల సంవత్సరములు పట్టును. ఈ ప్లాస్టిక్ పదార్థములు కారణముగా మానవులకు కేన్సర్ మరియు జంతుజాలములకు జబ్బులు వచ్చును. కావున యీ వ్యర్థ పదార్థములను సాంకేతికముగా ప్రోసెస్ చేయుటకు కొన్ని ప్రతిపాదనలు వచ్చినవి. వీటిపై కమీషనర్, యింజినీర్లు మరియు సి.యం.ఓ.హెచ్ వారితో మద్రాసు నగరములో ఒక ప్లాస్టిక్ ప్రాసెసింగ్ యూనిట్‌ను అధ్యయనము చేయుట జరిగినది. ఇందులో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థముల నుండి క్రూడ్ ఆయిల్ తయారు చేయబడుచున్నది. ఈ క్రూడ్ ఆయిల్ జనరేటర్లు మరియు ఇతరముల నిర్వహణ కొరకు ఉపయోగించవచ్చునని తెలిపిరి. ఈ పద్ధతి వలన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థములను పర్యావరణకు అనుకూలముగా ఉపయోగించుకోవచ్చును.

13 వ ఆర్ధిక సంఘం నిధులతో విజయవాడ నగర ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్ 2010-11 సంవత్సరమునకు తయారు చేసి కౌన్సిల్ వారి తీర్మానము నెం.642, dt.20-09-10 ద్వారా ఆమోదించి కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , హైదరాబాద్ వారికి సమర్పించడమైనది. అందుపై వారు ఈ క్రింది నాలుగు సెక్టారులకు రూ.391.39 లక్షలకు ఆమోదము తెలిపినారు.

| వ. నెం | పని వివరము | మంజూరు విలువ రూపాయలు లక్షలలో |
|---|---|---|
| 1 | ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతిపై సమగ్ర ఘన వ్యర్థ ముల నిర్వహణకు (I.S.W.M. under PPP) (వెహికల్స్, సామాగ్రి కాకుండా) | 100.00 |
| 2 | నగర శానిటేషన్ ప్లాన్‌కు అనుగుణముగా కావలసిన నగర మురుగు నీటి కాలువలు నిర్మించుటకు | 283.69 |
| 3 | సర్వీస్ లెవల్ బెంచ్ మార్కింగ్ కొరకు | 4.50 |
| 4 | డబుల్ ఎంట్రీ అకౌంటింగ్ (DEABAS) | 3.00 |
| | **మొత్తము** | **391.39** |

10 టన్నుల కెపాసిటీ కల ప్లాస్టిక్ వేస్ట్ ప్రోసెసింగ్ యూనిట్ ను ఏర్పాటుకు సుమారు రూ.10.00 కోట్లు ఖర్చు అగును.కావున ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతిలో ఈ యూనిట్‌ను నిర్మించుటకు ప్రతిపాదించడమైనది. సదరు యూనిట్ ఏర్పాటుకు కార్పోరేషన్ వారు రూ.100.00 లక్షలతో మరియు మిగతా ఖర్చు టెండరు దారుడు భరించి ఆ యూనిట్ నడుపుటకు పి.పి.పి మోడల్‌లో EOI పిలుచుటకు నిర్ణయించబడినది.

13 వ ఆర్ధిక సంఘము నిధుల నందు ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్య పద్ధతిపై సమగ్ర ఘన వ్యర్థ ముల నిర్వహణకు (I.S.W.M. under PPP) (వెహికల్స్, సామాగ్రి కాకుండా) పి.పి.పి.మోడ్ ద్వారా ప్లాస్టిక్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను నున్నలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌లో ఏర్పాటు చేయుటకు నగరపాలక సంస్థ వాటాగా రూ.100.00 లక్షలు మంజూరు అయినందున ఈ యూనిట్ ఏర్పాటు చేయుటకు 5 ఎకరముల స్థలము కావలసియున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ వారు కృష్ణాజిల్లా కలెక్టరు గారి ద్వారా నున్న గ్రామ పంచాయితీ పరిధిలో గల 100.34 ఎకరముల స్థలము కొత్త డంపింగ్ యార్డ్ కొరకు (MSW) సేకరించుట జరుగుచున్నది. సదరు స్థల సేకరణకు కావలసిన సొమ్ము 12వ ఆర్ధిక సంఘము నిధుల నుండి రూ. 9.015 కోట్లు సబ్ కలెక్టర్, విజయవాడ వారికి చెల్లించడమైనది. సదరు స్థలము రాబోవు కొద్ది కాలములో విజయవాడ నగరపాలక సంస్థ వారికి స్వాధీన పరచుటకు జిల్లా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టినారు. సదరు స్వాధీన పరచు స్థలము నుండి 5 ఎకరములు ఈ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ యునిట్ నెలకొల్పుటకు కేటాయించవలసియున్నది. ఈ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కార్పోరేషన్ వారికి స్థలము మీద లీజు రూపములో ఆదాయము మరియు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థముల వలన పర్యావరణమునకు నష్టము లేకుండా నివారించవచ్చును. కావున పి.పి.పి.మోడ్ ద్వారా ప్లాస్టిక్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను నున్నలో ప్రతిపాదిత

డంపింగ్ యార్డ్ స్థలములో ఏర్పాటు చేయుటకు మరియు అందుకు అవసరమగు 5 ఎకరములు స్థలమును కేటాయించుటకు మరియు పి.పి.పి మోడల్ క్రింద EOI పిలుచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది. (Rc.V1-144464/10)

11/49- విజయవాడ నగరపాలక సంస్థ నందు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, అమలుపరచుటకు JNNURM పథకము క్రింద రూ.58.05 కోట్లు DPR మంజూరు అయినది. ఈ ప్రాజెక్ట్ నందు భాగముగా ప్రైమరి కలెక్షన్ మరియు సెకండరి కలెక్షన్ కొరకు లిట్టర్ బిన్స్, డంపర్ బిన్స్, వెహికల్స్ కొనుగోలు చేసి వినియోగించుట జరుగుతున్నది. కాగా తదుపరి భాగమైన ట్రీట్‌మెంట్ మరియు డిస్పోజల్ పనులు కొరకు నున్న గ్రామము వద్ద ప్రతిపాదించిన 100.34 ఎకరముల స్థల సేకరణకై ప్రక్రియ జరుగుచున్నది. కాగా తాత్కాలిక ప్రాతిపదికగా పాతపాడు గ్రామము వద్ద ప్రయివేటు పార్టీ వారి దగ్గర నుండి 2.86 ఎకరములు తీసుకొని సైంటిఫిక్ డంపింగ్ యార్డ్ నిర్మించుట జరిగినది.

ఈ ప్రాజెక్ట్ నందు ముఖ్య అంశములైన 150 మెట్రిక్ టన్నులు కంపోస్ట్ ప్లాంట్ నిర్మాణము, 200 మెట్రిక్ టన్నులు శానిటరి లాండ్ ఫిల్ (5 సంవత్సరములకు సరిపడు పరిమాణము కలది.) మరియు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణపు పనులు చేపట్టుటకు సుమారు 100 ఎకరముల స్థలము కావలసియున్నది. వీటికి JNNURM ప్రాజెక్టులో రూ.25.00 కోట్లు కేటాయించబడినది.

సదరు స్థల సేకరణ కొరకు కృష్ణా జిల్లా కలెక్టరు వారిని నున్న గ్రామ పంచాయితీ పరిధిలో 100.34 ఎకరాలు స్థలమును సేకరణకు కోరుట జరిగినది. సదరు స్థల సేకరణకు కావలసిన సొమ్మును 12th Finance నిధుల నుండి రూ.9.015 కోట్లు సబ్ కలెక్టర్, విజయవాడ వారికి జమ చేయడమైనది. ఈ స్థలము రాబోవు కొద్ది కాలములో విజయవాడ నగరపాలక సంస్థ వారికి స్వాధీన పరచుటకు చర్యలు చేపట్టినారు. ఈ MSW Project క్రింద మంజూరు కాబడిన రూ.58.05 కోట్లు పనులు ది.31-03-2012 లోపల పూర్తి చేయవలసియున్నది.

జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం పథకములో భాగముగా డంపింగ్ యార్డ్ నందు చేపట్టవలసిన సెగ్రిగేషన్, కలెక్షన్, ప్రాసెసింగ్ మరియు డిస్పోజల్ పనులకై టెండర్లు పిలువవలసియున్నది. ఈ పద్ధతిని వివిధ కార్పోరేషన్‌లలో అమలులో వుండుట పరిశీలించడమైనది. ఈ పద్ధతి వలన ప్రాసెసింగ్ డిస్పోసల్స్ లో జరుగు యిబ్బందులను అధిగమించవచ్చును. మరియు రీసైకలింగ్ టీమ్స్ మరియు కంపోస్ట్ ప్లాంట్‌ల నుండి వచ్చు కాంపోస్ట్ అను వివిధ Products నుండి వచ్చు లాభము వలన మరియు కార్పోరేషన్ యిచ్చు ట్రిప్పింగ్ ఫీజు ద్వారా ఆర్థివనరులు పెంపొందించు అవకాశము వున్నది. యిదే విధముగా కార్పోరేషన్ కు నున్న గ్రామ పరిధిలో వచ్చు ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ స్థలములో కంపోస్ట్ ప్లాంట్, RDF ప్లాంట్, సైంటిఫిక్ శానిటరి లాండ్ ఫిల్ పద్ధతుల ద్వారా గార్బేజ్ డిస్పోజల్ చేయుటకు కావలసిన Infrastructure ను టెండరు దారుడు సొంతముగా నిర్మించి వి.యం.సి. వారు నిర్ధేశించిన కాలము మెయింటినెన్స్ చేయుటకు గార్బేజ్ కలెక్షన్, Transportation పనులు కూడా వారే చేయుటకు కావలసిన టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది. MSW 2000 Rules ప్రకారముగా నిర్వహణ చేయుటకు సాంకేతికంగా, న్యాయపరముగా కావలసిన సలహాలు, సూచనలు, షరతులను టెండరు లో పొందు పరచవలసియున్నది. దీనికి గాను ఒక అనుభవము గల కన్సల్టెన్సీని నియమించి వారి సహాయము ద్వారా టెండర్లు పిలచి నిర్ణయించుటకు మరియు Infrastructure కు అగు ఖర్చు సుమారుగా Rs.25.00 కోట్లు JNNURM MSW నందు ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి ముందు ప్రతిపాదించడమైనది. ట్రిప్పింగ్ ఫీజును మునిసిపల్ ఫండ్స్ (జనరల్ ఫండ్స్) నుండి ఖర్చు చేయుటకు ప్రతిపాదించడమైనది. కావున విజయవాడ నగరములో MSW ను కలెక్షన్ నుండి డిస్పోజల్స్ వరకు చేయు మొత్తము పనులకు కావలసిన టెండర్లు పిలుచుటకు అవసరము అన్ని పనులు మరియు డాక్యుమెంట్స్ తయారు చేయుటకు కన్సల్టెన్సీ నియమించుటకై EOI పిలుచుట కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (Rc.V1-112489/2011)

12/50- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవెట్ లిమిటెడ్ వారు 6 మెగావాట్లు పవర్ ప్లాంట్‌ను అజిత్‌సింగ్‌నగర్‌లో రోజుకు 225 మెట్రిక్ టన్నుల మునిసిపల్ గార్బేజ్‌ని ట్రీట్‌మెంట్ చేసి కరెంటును తయారుచేయుటకు విజయవాడ నగరపాలక సంస్థతో ది.18-07-01 న ఒప్పందము చేసికొనినారు. తదుపరి కొన్ని అంశములలో సప్లమెంటరీ ఒప్పందము కూడా చేసుకొని యున్నారు. యిందుకొరకు కార్పోరేషన్ వారు అజిత్‌సింగ్‌నగర్ లో 10 ఎకరముల స్థలము లీజుకు యిచ్చినారు. ఈ లీజు ప్రకారము శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవెట్ లిమిటెడ్ వారు ది. 01-04-02 నుండి ప్రాజెక్ట్ నిర్మాణము మొదలు పెట్టినారు. కరెంట్ ఉత్పత్తి డిశెంబరు,2003 నుండి మొదలు పెట్టి ది.31-03-09 నిలిపివేసినారు మరియు ఒప్పందము షరతులు

ప్రకారము శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవెట్ లిమిటెడ్ వారు చేయవలసిన ఈ క్రింది పనులు యింతవరకు చేపట్టలేదు.

1. ప్లాంట్ రోజుకు 225 టన్నులు చెత్తను తీసుకొని ప్రోసెసింగ్ చేయవలెను.
2. 12.5% చెత్తను సేకరించి ప్లాంటుకు ట్రాన్స్‌పోర్టు చేయుట
3. శ్రీ రామ్ ఎనర్జీ ప్లాంట్ కు కేటాయించిన స్థలము చుట్టు ప్రహారీగోడ నిర్మించుట
4. శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్లాంట్ లోపల సిమెంట్ రోడ్లు, ప్లానిటేషన్ మరియు కాంక్రీట్ ఫ్లాట్ ఫారమ్ మరియు డ్రైనేజీ సిస్టమ్స్‌ను నిర్మించుట.
5. టన్ను ఒక్కింటికి రూ.10.00 చొప్పున రాయిల్టీని నగరపాలక సంస్థకు చెల్లించుట

దీన్పై విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారు వివిధ మీటింగులు ది.03-01-08, 22-09-08, 17-11-08,21-11-08,18-12-08 నందు పైన పేర్కొనబడిన నిర్మాణములు చేసి ఒప్పందము ప్రకారము కార్పోరేషన్ వారికి చెల్లించవలసిన లాండ్ లీజ్ రూ.1,07,378/- మరియు చెత్త పై రాయిలిటీ రూ.37,06,875/- చెల్లించమని కోరియున్నారు. ఈ ప్లాంట్ జనవరి, 2007 నుండి మార్చి,2008 వరకు మొత్తము 15 నెలల కాల వ్యవధిలో 3 నెలల కాలము మాత్రమే పనిచేయుట జరిగినది. డిశెంబరు, 2008 నుండి చెత్తను తీసుకొనుట కూడా పూర్తిగా ఆపివేసినది. మరియు మార్చి,2009 నుండి పూర్తిగా ప్లాంట్ పని చేయుట లేదు. కావున ఒప్పందము నిబంధనలను పాటించ కుండా, చెత్తను ట్రీట్‌మెంట్ చేయకుండా కరెంట్ ఉత్పత్తి పనులను నిలిపివేసినారు. విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎన్ని నోటీసులు యిచ్చినను మరియు మునిసిపల్ కార్యాలయములో జరిగిన సమావేశముల యందు ఆదేశములు జారీచేసిన స్పందించలేదు. దీని కారణముగా నగరములో చెత్తను ట్రీట్‌మెంట్ చేయలేక పోవడం మరియు శానిటరి లాండ్ ఫిల్ స్థలముకు చెత్తను తరలించుట వలన కార్పోరేషన్ వారు ఎక్కువ మొత్తము ఖర్చు మరియు అనేక యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవెట్ లిమిటెడ్ వారు సదరు ప్లాంట్‌ను పున: ప్రారంభించుటకు గత రెండు సంవత్సరాల కాలము నుండి ఎటువంటి చర్యలు తీసుకొనందున విజయవాడ నగరపాలక సంస్థ వారు సదరు శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవెట్ లిమిటెడ్ సంస్థ పై తగు చర్యలు తీసుకొనవలసియున్నది. శ్రీ రామ్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవెట్ లిమిటెడ్ వారు ఒప్పందము ప్రకారముగా చెత్తను ట్రీట్‌మెంట్ చేయనందున, కార్పోరేషన్ వారు యిచ్చిన నోటీసులు మరియు సమావేశముల యొక్క ఆదేశములకు స్పదించనందున, వారి ఒప్పందము ను రద్దు పరచి వారికి కేటాయించిన 10 ఎకరముల స్థలమును స్వాధీనము చేసుకొనుటకు చట్ట ప్రకారము నోటీసులు యిచ్చుటకు తగు చర్యలు తీసుకొనుటకు కమీషనర్ గారికి అనుమతి యివ్వవలసినదిగా కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది. (Rc.V1-11686/2000)

13/51- విజయవాడ నగరము నందు బీసెంట్ రోడ్డు పూర్వ కాలము నుండి అతి పెద్ద వ్యాపార మరియు వాణిజ్య ప్రదేశముగా చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నది. ఇచ్చట అన్ని రకముల వ్యాపారములు అనగా బట్టలు, పాదరక్షలు, జ్యువలరీ, బ్యాంకింగ్, ఫ్యాన్సీ మొదలగు వ్యాపారములు నిర్వహించబడుచున్నవి. సదరు రోడ్డు నందు ఎలక్ట్రికలు, టెలిఫోన్, నెట్ కేబుల్స్, సిటీకేబులు, నివాసగృహములు మరియు వ్యాపార సంస్థలకు గల సర్వీసు కనెక్షన్లు ఎక్కువ మొత్తములో ఇబ్బందికరంగాను అపాయకరముగాను ఉన్నవి. అందుపై రోడ్డు నందు డక్టు ఏర్పాటుచేసి సదరు కేబుల్స్ వేయవలసియున్నది మరియు డక్టుపై ఏర్పాటు చేయు స్లాబులపై ఫ్లాట్‌ఫారం వ్యాపారము చేసుకొనవచ్చును. దీని వలన రోడ్డు నందు అడ్డదిడ్డంగా ఉన్నటువంటి వ్యాపారమును క్రమ పద్ధతిలో ఏర్పాటుచేసి రోడ్డును సౌకర్యముగాను సక్రమంగాను ఉపయోగించు కొనవచ్చును. సదరు పనులు చేపట్టుట కొరకు కౌన్సిల్ వారు తీర్మానము నెం 8 తేది.23-12-2010లో 1 మరియు 2 అంశములను ఫేజ్డ్‌మేనర్‌లో చేయుటకు ఆమోదించిన తీర్మానము కౌన్సిల్ వారి ఎరుక నిమిత్తము చదవడమైనది. అందుపై ఈ క్రింది తెలిపిన రోడ్డును అభివృద్ధిచేసి రోడ్డు మద్యన డక్టు ఏర్పాటు చేయుటకు ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

1) 21వ డివిజన్ బీసెంట్ రోడ్డును యం.జి రోడ్డు నుండి గోపాలరెడ్డి రోడ్డు వరకు రోడ్డు డ్రైన్స్‌తో అభివృద్ధి చేసి కేబుల్స్ డక్టు ఏర్పాటుచేయుట. : రూ.99.94 లక్షలు

2) 21వ డివిజన్ నందు బీసెంట్ రోడ్డును గోపాలరెడ్డి రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు రోడ్డు డ్రైన్స్‌తో అభివృద్ధి చేసి కేబుల్స్ డక్టు ఏర్పాటుచేయుట : రూ.80.00 లక్షలు

3) 21వ డివిజన్ నందు బీసెంటు రోడ్డును ప్రకాశం రోడ్డు నుండి కార్ల్‌మార్క్స్ రోడ్డు వరకు రోడ్డు, డ్రైన్స్‌తో అభివృద్ధి చేసి కేబుల్స్ డక్టు ఏర్పాటుచేయుట. : రూ.83.10 లక్షలు

--------------------

రూ. 263.04 లక్షలు

-------------------

పై మూడు అంచనాలకు అగు మొత్తం రూ.263.04 లక్షలు మంజూరు చేయుటకు మరియు అందు రూ.200 లక్షలకు బీసెంట్ రోడ్డు అభివృద్ధి కొరకు 2011-2012 సంవత్సరం బడ్జెట్ నందు కేటాయించిన రూ.200 లక్షల నుండి ఖర్చు చేయుటకు, రూ.9.95 లక్షలు 2011-2012 సంవత్సరపు రివైజ్‌డ్ బడ్జెట్ నందు ప్రొవిజన్ చూపుటకు మిగిలిన రూ.53.09 లక్షలు 13వ అర్థిక సంఘం నిధులు (సి.ఆర్. నెం 31 - 2/3 ది 2-2-11) నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. మరియు పై మొత్తమును ఎడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం వారికి పంపుటకు మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి అనుమతికి లోబడి టెండర్లు పిలుచుటకు గాను కౌన్సిల్ వారి అమోదమునకు ఉంచడమైనది.
(Rc.EE.III-106082 / 2011)

14/52 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో రామలింగేశ్వర నగర్ నందు గల 10 ఎం.జి.డి. క్లియర్ వాటర్ సంప్ కమ్ పంపు హౌస్ ది.19-9-2010 తేదీన హఠాత్తుగా క్రుంగి అచ్చట గల 3 నెం.లు కిర్లోస్కర్ మేక్ 180 హెచ్.పి. పంపు సెట్లు, 900 ఎమ్.ఎమ్. డయామీటరు పంపింగ్ మెయిన్ పాడగుట వలన పటమట ఏరియాలకు నీటి సరఫరా చేయు రిజర్వాయర్లు పంపింగ్‌కు అంతరాయము ఏర్పడినది. ప్రస్తుత అవసరములకుగాను 6.00 ఎం.జి.డి. సామర్థ్యము గల సదరు క్లియర్ వాటర్ సంప్-కమ్ పంపు హౌస్ తాత్కాలికముగా పునరుద్ధరించి 2.50 ఎం.జి.డి. సరఫరా చేయుట జరుగుచున్నది. ఈ విషయమును ప్రభుత్వమునకు నివేదించిన తరువాత ప్రభుత్వము వారు నిపుణుల కమిటీని నియమించిరి.

అందుపై ది.24-09-2010న గల ప్రభుత్వము వారి FAX మెసేజ్ యందు స్పెషల్ ఆఫీసర్ & E.N.C. (PH)హైదరాబాదు వారు ప్రభుత్వము వారికి M/s. కిర్లోస్కర్ కంపెనీ వారు సదరు పంప్పు మరియు మోటార్లు తయారుచేసి సప్లై చేసియున్నారనియు, కావున సదరు రిపేర్లు మరియు మరమ్మత్తులు వగైరాలు M/s. కిర్లోస్కర్ కంపెనీ మాత్రమే చేయగలదనియు మరియు ఇతర స్థానిక కంపెనీలకుగాని ఈ రిపేర్ల పని అప్పగించబడిన యెడల సరైన మరమ్మత్తులు చేయుట సాధ్యపడదనియు తెలియజేసినారు. అందుపై సదరు మరమ్మత్తు పనులకు స్పెషల్ ఆఫీసర్ & E.N.C.(PH) వారి సూచనలతో M/s. కిర్లోస్కర్ కంపెనీ వారితో మరమ్మత్తు పనులు చేయించవలసినదిగా సూచించినారు.

పై ప్రభుత్వము వారి సూచనలననుసరించి ది.25-09-2010న M/s. కిర్లోస్కర్ కంపెనీ వారికి సదరు మరమ్మత్తులు చేయు నిమిత్తము వారి సర్వీసు ఇంజనీర్లను మరియు మెటీరియల్స్ పంపించవలసినదిగా కోరటమైనది. అందుపై M/s. కిర్లోస్కర్ కంపెనీ వారు ది.27-10-2010న లేఖ ద్వారా సదరు రిపేర్లకు సంబంధించి రూ.124.50 లక్షలు ఖర్చు అగునని అంచనాలు తెలియపరచినారు.

అందుపై కమీషనరు గారు ప్రజల అవసరముల దృష్ట్యా మరియు రాబోవు వేసవి కాలము నందు నీటి ఎద్దడి లేకుండా నివారించుటకుగాను ది.12-3-2011న స్పెషల్ ఆఫీసర్ & E.N.C. (PH) గారితో సంప్రదించిన మీదట సదరు మరమ్మత్తు పనులు చేపట్టుటకు ప్రభుత్వ అనుమతులకు లోబడి M/s. కిర్లోస్కర్ కంపెనీ వారికి వర్కు ఆర్డరు జారీ చేయటమైనది.

10 ఎం.జి.డి. క్లియర్ వాటర్ సంప్-కమ్-పంపు హౌస్ నందు 3 నెం.లు కిర్లోస్కర్ పంప్ సెట్లు రిపేరు చేయుటకుగాను అంచనా విలువ రూ.124.50 లక్షలు మంజూరు చేయుటకు ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

రోబోవు వేసవి కాలములో ప్రజలకు నీటి సరఫరా చేయుటలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేయవలసియున్న ఆవశ్యకత దృష్ట్యా సదరు మోటార్లు రిపేరు పనులను ప్రభుత్వము వారి అనుమతికి లోబడి ప్రభుత్వము వారి సూచనలననుసరించి M/s. కిర్లోస్కర్ కంపెనీ వారికి పని ఉత్తర్వులు ఇచ్చిన

కమీషనరు గారి చర్య రాటిపై చేయుటకు ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవట్మైనది. (Rc.E.E.-3 / 101549 / 11)

15/53- వాంబే కాలనీ, రాధానగర్ మరియు న్యూరాజ రాజేశ్వరిపేట లలో పేదవారికి జె.యన్.యన్.యు.ఆర్.యం. పథకము క్రింద జి+3 గృహ నిర్మాణము చేయబడినవి. నగరపాలక సంస్థ పేదలకు మౌలిక సదుపాయములు కల్పించు పథకముల క్రింద లబ్ధిదారులను గుర్తించి వారికి గృహములు కేటాయించబడినవి. డ్రైనేజి మరియు మంచినీటి సౌకర్యములు విజయవాడ నగరపాలకసంస్థచే కల్పించబడినవి. కాని యిప్పటి వరకు గృహ యాజమానులను ఆస్థి పన్ను లేకపోవుట వలన డ్రైనేజి మరియు మంచినీటి కనెక్షన్ కొరకు చెల్లించవలసిన డొనేషను, నెలవారీ చార్జీలు వసూలు చేయుబడుటలేదు. ఇటీవల కాలములో ఆస్థిపన్ను విధించబడినది. అందువలన నీటి చార్జీలు, డ్రైనేజి చార్జీలు గృహయజమానులు నుండి వసూలు చేయవలసియున్నది.

ప్రస్తుతము అములులో ఉన్న బైలాల ప్రకారము అపార్టుమెంటు ఇచ్చే విధముగా 20 యం.యం. జి.ఐ. పైపునకు రూ. 65,000/- డొనేషను అగును. కానీ ఈ లబ్ధిదారులు దారిద్ర్యరేఖకు దిగువనవున్నవారు, మరియూ ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం.1089, ది.25-7-08 ప్రకారము దారిద్యరేఖకు దిగువున ఉన్నవారికి రూ.200/- డొనేషన్ పై మంచినీటి సరఫరా కనెక్షను మంజూరు చేయవలను. కావున ఈ క్రింది తెలిపిన విధముగా డ్రైనేజి మరియు మంచినీటి సౌకర్యములు ఏర్పాటుచేయుటవలన ప్రత్యేక అనుమతిని కౌన్సిల్ వారిని కోరడమైనది.

1 లబ్ధిదారులనుండి విడివిడిగా ప్రతి కుళాయి కనెక్షనకు డొనేషను రూ. 200/- చొప్పున వసూలు చేయుటకు మరియు నెలవారి నీటి చార్జీల క్రింద నెలకు రూ. 50/- ప్రతి ఇంటికి.

2 ప్రతి లబ్ధిదారునుండి విడివిడిగా డ్రైనేజి కనెక్షను డొనేషను నిమిత్తము రూ. 1000/- చొప్పున వసూలు చేయుటకు. (రోడ్డు కటింగ్ చార్జీలు మినహాయింపు) మరియు నెలవారీ వాటర్ క్లోజెట్ నకు చార్జీలు రూ.15/- చొప్పున వసూలు చేయుటకు.

పైన తెలిపిన విధముగా చార్జీలు వసూలు చేయుటకు అనుమతి కొరచూ కౌన్సిల్ వారిముందుంచడమైనది. (ఆర్.సి.ఇ11-147417/2011).

16/54- విజయవాడ నగరము నందు మంచినీటి సరఫరా కొరకు ఖర్చు చేయు వ్యయము హెచ్చుగాను మరియు మంచినీటి పై వచ్చు ఆదాయము చాలా స్వల్పముగా యున్నది. మంచినీటి సరఫరా మరియు నిర్వహణ కొరకు 40% నుండి 60% అధికముగా వ్యయము చేయుచున్నందున మంచినీటి టారిఫ్ ను పెంచుతూ కౌన్సిలువారి ముందుంచిన ఆఫీసు ప్రతిపాదన నెం.21 ది. 23.12.2010ను కౌన్సిలువారు సమ్మతించియుండనందున మంచినీటి సరఫరా కొరకు అగు వ్యయము మరియు వచ్చు ఆదాయములను సమతుల్యత పరచుటకు మరియు సర్ప్లస్ వాటరును తగు రీతిలో వినియోగించుటకు ఈ క్రింది ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

1. **ఆస్థిపన్ను లేని మరియు నాన్-సబ్ డివిజన్ ఇళ్ళకు మరియు అన్ రిజిష్టర్డు ఇళ్ళకు డ్రైనేజి మరియు నీటి కనెక్షనులు మంజూరుచేయుట.**

నగరములో అనేక నాన్-సబ్ డివిజన్ మరియు అన్ రిజిష్టర్డు ఇళ్ళూ కలవు వీటికి అస్థి పన్నులు లేనందున మంచినీటి మరియు డ్రైనేజి కనెక్షన్ల ఆవశ్యకత యున్నప్పటికి మంచినీటి సరఫరా మరియూ డ్రైనేజి కనెక్షనులు మంజూరు చేయలేకపోవుచున్నాము సదరు ఇళ్ళకు ఆస్థిపన్ను లేకపోయినప్పటికి ప్రత్యేకముగా తయారుచేయబడిన మాడ్యూల్ ద్వారా నీటి సరఫరా మరియు డ్రైనేజి కనెక్షనులు మంజూరు చేసి నెలవారి టారిఫ్‌లు విధించి వసూలు చేయవచ్చును

ఈ పద్ధతిలో కనెక్షనులు యిచ్చుట ద్వారా ప్రజలనీటి అవసరములు తీర్చుటకు అవకాశము కలుగును.

2. **అపార్ట్‌మెంట్లకు అదనపు వాటరు సప్లై కనెక్షనులు మంజూరుచేయుట**

ప్రస్థుతము విజయవాడ నగరపాలకసంస్థ మంచినీటి సరఫరా బైలా ప్రకారము ఒక అపార్టుమెంటు మొత్తమునకు ఒక కనెక్షను మాత్రమే యిచ్చుట జరుగుచున్నది. కొంతమంది అపార్టుమెంటు వాసులు అదనపు మంచినీటి సరఫరా కనెక్షను

మంజూరుచేయవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నారు మరియు అందుకు అగు డొనేషను చార్జీలను చెల్లించుటకు సమ్మతించుచున్నారు కావున అదనముగా మంచినీటి సరఫరా కనెక్షను కావలసిన అపార్టుమెంటునకు మీటర్ పద్దతిపై ప్రస్తుతము వసూలు చేయు డోనేషన్ చార్జీలు చెల్లించిన యెడల అదనపు కనెక్షను యివ్వవచ్చును.

ఈ పద్ధతిలో ప్రజలను ప్రోత్సహించుటకుగాను ప్రస్తుతము వసూలు చేయు డొనేషన్ చార్జీలో ఈ పథకము ప్రారంభించిన తేదినుండి ఒక నెల కాలము వరకు 25% చార్జీలు రాయితీ మంజూరు చేయవచ్చును.

3. **వ్యక్తిగత ఇళ్ళకు అదనపు నీటి కనెక్షను మంజూరు చేయుట.**

ప్రస్థుతము విజయవాడ నగరపాలకసంస్థ మంచినీటి సరఫరా బైలా ప్రకారము ఒక ఆస్థిపన్ను అసెస్మెంటు ఉన్న ఇంటికి ఒక కనెక్షను మాత్రమే మంజూరు చేయుట జరుగుచున్నది. కొంతమంది వారి అవసరము కొరకు అదనపు నీటి కనెక్షను మంజూరు చేయవలసినదిగాను మరియు అందుకు అగు డొనేషను చార్జీలు చెల్లించుటకు సంసిద్దత తెలుపుచున్నందున వ్యక్తిగత ఇళ్ళకు ట్యాపు రేటు పై అదనపు కనెక్షను మంజూరు చేయవచ్చును.

ఈ పద్దతిలో ప్రజలను ప్రోత్సహించుటకుగాను ప్రస్తుతము వసూలు చేయు డొనేషన్ చార్జీలో ఈ పథకము ప్రారంభించిన తేదినుండి ఒక నెల కాలమునకు 50% చార్జీలు రాయితీ మంజూరు చేయవచ్చును.

తదుపరి అవసరమును బట్టి రాయితీ కాల వ్యవధి పెంచుటకు కమీషనరుగారికి అధికారము ఇవ్వనగును. దీని ద్వారా ప్రజల నీటి అవసరాలను తీర్చవచ్చును మరియు సర్ప్లస్ వాటరును తగు విధముగా వినియోగించుటకు అవకాశము కలదు.

పై తెలియచేసిన పద్దతుల అమలుజరిపినచో మంచినీటి సరఫరా నుండి వచ్చు ఆదాయమును పెంపుదల చేసుకోనుచూ ప్రజలకు నాణ్యామైన మంచినీటి సరఫరా మరియు సేవలు అందించవచ్చును.

కావున మంచినీటి సరఫరా మరియు నిర్వహణ కు అగు వ్యయము తద్వారా వచ్చు ఆదాయములలో సమతుల్యాత సాదించుటకు మరియు నాణ్యామైన మంచినీటి సరఫరాను అధికముగా అందించుటకు పై తెలియచేయబడిన పద్దతులను అమలుజరుపుటకు గాను మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ11- 166525/2010)

17/55- డైరెక్టర్, సాంప్రాదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము వారి లేఖ నెం. 05/10/2010-22/ST ది.27-01-2011 లో 11 వ ప్లాను పిరియడు నందు **"సోలార్ నగరముల అభివృద్ధి"** ప్రోగ్రామ్ నిర్వహణ గురించి తెలియచేసియున్నారు.

దేశంలో సోలార్ నగరములుగా అభివృద్ధి పరచుటకుగాను గుర్తించిన 60 నగరములలో విజయవాడ ఒకటిగావున్నది కావున, పైన పేర్కొన ప్రోగామ్ లోని అంశములు అమలు పరచుటకు అమోదం కోరకు ప్రతిపాదనలు పంపవలసినదిగా కోరడమైనది మరియు డ్రిస్ట్రిక్ మేనేజరు, నెడ్కాప్, కృష్ణా వారు కూడా వారి యొక్క మేనెజింగ్ డైరెక్టరు హైదరాబాదు వారి యొక్క సూచన మేరకు విజయవాడను **"మోడల్ సోలార్ నగరముగా అభివృద్ధి"** పరచుటకు ప్రతిపాదనలు పంపవచ్చునని తెలిపినారు. విజయవాడను **"మోడల్ సోలార్ నరగముగా"** ప్రతిపాదించిన యెడల, కేంద్ర ప్రభుత్వము నుండి **"సోలార్ నగరముల అభివృద్ధి"** ప్రోగ్రామ్ ద్వారా కేంద్ర ఆర్ధిక సహాయం (CFA) రూ. 9.50 కోట్లు వరకు వుండును మరియు రూ.9.50 కోట్లు మ్యాచింగ్

ఫండును విజయవాడ నగరపాలక సంస్థ/ రాష్ట్ర ప్రభుత్వము/ జిల్లా అధారిటి/ లేదా నగరపాలక సంస్థ స్వంత నిధులు లేదా ఇతరపద్ధతులు ఆనగా పబ్లిక్ ప్రవేట్ భాగస్వామ్యం (పి.పి.పి.) ద్వారా సమకూర్చవలెను. కావున విజయవాడను మోడల్ సోలార్ నగరంగా రూ.19.00 కోట్లతో అభివృద్ధి పరచుటకు కేంద్ర ప్రభుత్వము సాంప్రదాయేతర ఇంధన వనరుల శాఖకు ప్రతిపాదనలు పంపుటకు మరియు మ్యాచింగ్ ఫండు రూ.9.50 కోట్లును పి.పి.పి. పద్ధతిపై సమకూర్చుటకు వ్రాసిన ప్రతిపాదనను కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది. (Rc.E3-148888/2008)

18/56- విజయవాడ నగరపాలక సంస్థ వారి దండమూడి రాజగోపాలరావు ఇండోరు స్టేడియంలో నూతనంగా సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్ చేయుటకు మరియు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు ఇంజనీరింగ్ సెక్షన్ వారిని సంప్రదించగా వారు షుమారు రూ.1,00,00,000/-లు ఖర్చు అగునని ఎస్టిమేట్స్ తయారు చేసి ఇవ్వడమైనది.

కావున దండమూడి రాజగోపాలరావు ఇండోరు స్టేడియంలో నూతనంగా సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్ మరియు జనరేటర్ ఏర్పాటు చేయుటకు అగు వ్యయము రూ.1,00,00,000/-లు ఆమోదించవలసినగా కౌన్సిల్ వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(2011-2012 సంవత్సరము బడ్జెట్ నందు దండమూడి రాజగోపాలరావు ఇండోరు స్టేడియం అభివృద్ధికి, ఎయిర్ కండీషన్ ఏర్పాటు చేయుటకు మరియు కరెంటు ఖర్చుల కొరకు రూ.2,00,00,000/- లు కేటాయించడమైనది)
(ఆర్.సి.డి.యస్.112689/2011)

19/57- విజయవాడ నగరపాలక సంస్థ వారి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు గల 12 బ్లాకుల గ్యాలరీలపైన లైట్ వెయిట్ రూఫింగ్ ఏర్పాటు చేయుటకుగాను ఇంజనీరింగ్ సెక్షన్ వారిని సంప్రదించగా వారు షుమారు రూ.1,27,00,000/- లు అగునని వారి యొక్క ఎస్టిమేట్ నందు తెలిపినారు.

కావున ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు 12 బ్లాకుల గ్యాలరీల పైన లైట్ వెయిట్ రూఫింగ్ ఏర్పాటు చేయుటకుగాను వ్యయము మొత్తము రూ.1,27,00,000/- ఆమోదించవలసినదిగా కౌన్సిల్ వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(2011-2012 సంవత్సరము బడ్జెట్ నందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి కొరకు రూ.2,00,00,000/- లు కేటాయించడమైనది)
(ఆర్.సి.డి.యస్.112688/2011)

20/58- విజయవాడ నగరపాలక సంస్థ లెనిన్ సెంటర్ రైవస్ కాలువ ప్రక్కన లెనిన్ విగ్రహము వెనుక టాక్సీ స్టాండు కలదు. విజయవాడ నగరములో వ్యాపార కూడలిగా వున్న బీసెంటు రోడ్డు మరియు కార్ల్ మార్క్సు రోడ్లు వున్నవి. మోటారు వెహికల్స్‌కు, కార్ల పార్కింగ్ సౌకర్యములేక ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. అందువలన ప్రస్తుతము టాక్సీ స్టాండు వున్న స్థలము నందు రెండు భూగర్భ సెల్లార్లను నిర్మించి, పార్కింగ్ కొరకు మరియు టాక్సీ స్టాండు వార్లకు, గ్రౌండు ఫ్లోరును రైవస్ కాలువ ఒడ్డున వున్న రెడీమేడ్ గార్మెంట్స్ మరియు పాత పుస్తకముల షాపుల వారికి కేటాయించుటకు మిగిలిన 5 అంతస్తుల షాపింగ్ సముదాయమునకు షుమారు అంచనా విలువ రూ.500.00 లక్షలుగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

ప్రస్తుతం 2 సెల్లార్ పార్కింగ్‌లకు మరియు గ్రౌండు ఫ్లోరుకు రూ.197.00 లక్షలు అంచనాలు మంజూరు కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ ఈ మొత్తమును 2011-2012 రివైజ్డ్ బడ్జెట్‌లో చూపి పనులు చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.EE.3 / 112705 / 2011)

21/59- విజయవాడ నగరపాలక సంస్థ పరిదిలో ముఖ్య కూడలి ప్రాంతములైన లెనిన్ సెంటర్, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము సెంటర్, పైపుల రోడ్డు జంక్షన్ సెంటర్లను ఆయా సెంటర్ల ప్రాముఖ్యత దృష్ట్యా మరియు భవిష్యత్తు అవసరముల దృష్ట్యా వాటిని అభివృద్ధిపర్చవలసిన అవసరమున్నదని, కావున పై తెల్పిన సెంటర్ల నందు అనగా లెనిన్ సెంటర్, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము సెంటర్, పైపుల రోడ్డు జంక్షన్ సెంటరు, పంజా సెంటర్ల నందు రోడ్డు వెడల్పు, జంక్షను అభివృద్ధి, లైటింగ్, డివైడర్స్ మొదలగు అభివృద్ధి కార్యక్రమములు చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.
(ఆర్.సి.జి2-112556 / 11)

22/60- గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టము 1955 సెక్షన్ 212లోని సబ్ సెక్షన్-1 ప్రకారము మరియు ది.29-10-1990న గల ప్రభుత్వ ఉత్తర్వు నెం.G.O.Ms. No.439 మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంటు (TC) డిపార్టుమెంటు నందు ఆస్థి పన్ను పెంపుదలపై విధించిన ఆంక్షలను ది.5-3-2011న గల ప్రభుత్వ ఉత్తర్వుల నెం.88 MA & UD (TC) డిపార్టుమెంటు ద్వారా 9, 10 మరియు 11 రూల్సు రద్దుపరచబడినవి.

కావున సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (Rc.D.C.(R) No.133653/2009).

23/61- ది.6-11-1996 జి.ఓ.యం.యస్. నెం.581 యం.ఏ. & యు.డి. (జి2) డిపార్టుమెంట్ మరియు ది.18-1-2000 జి.ఓ.యం.యస్. నెం.30 యం.ఏ. & యు.డి. (జి2) డిపార్టుమెంట్ గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఈ క్రింది విధముగా ఉత్తర్వులు జారీ చేసినారు.

మునిసిపాలిటీలు / నగరపాలక సంస్థలలో పారిశుధ్య పనులు నిర్వర్తించుటకుగాను పని వారిని, సొసైటీల రిజిష్ట్రీకరణ చట్టం క్రింద రిజిష్టరు చేయబడిన సొసైటీల నుండి టెండర్లు పిలుచుట ద్వార మరియు పారిశుధ్య పనిలో కొంత భాగమును శానిటరీ వర్కర్లు యూనియన్ల వారికి టెండరు లేకుండా కేటాయించుట ద్వారా ప్రభుత్వము వారు సూచించిన నియమ నిబంధనల ప్రకారము వర్కర్లను పారిశుధ్య పనులకు తీసుకొనవలసినదిగా సూచించుట జరిగినది.

ఈ సందర్భములో విజయవాడ నగరపాలక సంస్థలో పారిశుధ్య పనులు అనగా రోడ్లు ఊడ్చుట, మురుగు కాల్వలు శుభ్రం చేయుట, ప్రతి యింటి నుండి (బాస్కెట్ కలెక్షన్) చెత్తను ట్రై సైకిల్స్ ద్వారా తీసుకొని వెళ్ళుట మొదలగు పనులు చేయుటకుగాను ప్రస్తుతము పని చేయుచున్న వర్కర్లు 976 కు అదనముగా షుమారుగా 2737 మంది వర్కర్లు విజయవాడ నగరములో పారిశుధ్య పనులు చేయుటకు అవసరమైనందున సదరు వర్కర్లను సొసైటీల రిజిష్ట్రీకరణ చట్టం క్రింద రిజిష్టరు చేయబడిన సొసైటీల నుండి అవసరమైన షుమారు 107 ప్యాకేజ్‌లను టెండరు పిలుచుట ద్వారా మరియు పారిశుధ్య పనిలో కొంత భాగమును శానిటరీ వర్కర్ల యూనియన్ల వారికి అనగా డ్వాక్రా, CMEY వర్కర్స్‌ని వినియోగించుకొనుటకు టెండరు విధానము లేకుండా కేటాయించు విషయములో ప్రభుత్వము వారు సూచించిన నియమ నిబంధనల ప్రకారము చర్య తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న కార్యాలయ సూచన చదవడమైనది. (ఆర్.సి. ఎఫ్.15-40785/2003)

24/62- తేది: 23-12-2010 గల సి.ఆర్. నెం.20 లో చెత్త నిర్వహణ వ్యయములను రాబట్టుటకు యూజర్ ఛార్జీలను 21,053 వ్యాపార సంస్థల నుండి రూ.3,98,00,000/- మరియు గృహముల నుండి రూ.4,14,00,000/-లు సంవత్సరమునకు రాబట్టుటకు నిర్ణయించబడినందున, అందుపై ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.973 యం.ఏ. & యు.డి. (హెచ్.1) డిపార్టుమెంటు, తేది: 21-8-2010 ప్రకారము యూజర్ ఛార్జీలు వసూలు చేయుటకు నిర్ణయించబడింది.

అందుపై ది.16-12-2010 గల మెమో నెం.16048/H1/2009, MA & UD (h1) Dept., వారిచే సదరు యూజర్ ఛార్జీల ప్రతిపాదనలను తదుపరి ఉత్తర్వులు యిచ్చునంత వరకు నిలుపుదల చేయవలసినదిగా జారీచేసి యున్నారు. తదుపరి మెమో నెం.15787/H1/2009 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ వారు తేది: 2-2-2011 నాడు ముందుగా జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ. ఆర్.టి. నెం.973 (H1) Dept., తేది: 21-08-2010 తాత్కాలికముగా నిలుపుదల

చేయుచూ యిచ్చిన ఉత్తర్వులు రద్దుపరచుచూ యిచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు కౌన్సిల్ వారి ముందు సమాచారము మరియు రికార్డు చేయుట కొరకు ఉంచడమైనది.
(Rc.F2-163019/2008).

25/63- శ్రీ మల్లాది విష్ణు, M.L.A., విజయవాడ సెంట్రల్ వారు ది.20-2-2011న జరిగిన రివ్యూ మీటింగ్ నందు పాయకాపురంలోని L.B.S. నగర్‌లోని ఆర్.ఎస్. నెం.59(పి), 60(పి), 62 (పి)లలో ప్లాటులను ఆక్రమించుకొని తాత్కాలిక ఇళ్ళు నిర్మించుకొని చాలా కాలంగా వుంటున్న వారి ప్లాటులను రెగ్యులరైజ్ చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియజేయునది ఏమనగా సదరు ఏరియాకు ఎల్.పి. నెం.27/1993లో మొత్తం 865 ప్లాటులకు లే-అవుట్ ఆమోదం పొందడమైనది సదరు ప్లాటులలో చాలా ఇళ్ళు హౌసింగ్ డిపార్టుమెంట్ వారిచే నిర్మించబడినవి. కొన్ని ప్లాటులు పల్లంగా వుండి, సక్రమంగా లేనందున మరియు ఖాళీగా వున్నందున సదరు ప్లాటులలో కార్నర్ ప్లాటులను, ఎలాట్ చేయని ప్లాటులను కొంత మంది ఆక్రమించుకొని తాత్కాలిక షెడ్స్ నిర్మాణం చేసుకొని వున్నారు.

ఇందు విషయమై అధికారుల ఆదేశముల ప్రకారం ఆక్రమణలను సర్వే నిర్వహించడమైనది. సర్వే ప్రకారం మొత్తం - 130 ఆక్రమణదారులలో 26 ఆక్రమణదారులు ఆక్రమించిన స్థలము లేఅవుట్ ఖాళీ స్థలము (Open Space) అయివున్నది. వాటిని నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేయబడవు.

తదుపరి సదరు లేఅవుట్ నందు ఎలాట్‌దారులకు చ.గ. రూ.15/-ల చొప్పున మరియు మార్పిడిదారులకు చ.గ. రూ.30/-ల చొప్పున కౌన్సిల్ వారి తీర్మానం నెం.233, తేది: 1-12-99 ప్రకారం మరియు అందుపై ప్రభుత్వం వారి G.O.Rt.No.1209 ననుసరించి రిజిస్ట్రేషన్లు చేయబడినవి. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల విషయమై ప్రభుత్వం వారు ది.30-4-08 వరకు మాత్రమే అనుమతించినందున రిజిస్ట్రేషన్లు నిలిపివేయబడినవి.

ఇందు విషయమై ప్రభుత్వం వారికి మరల గడువు కోరుచూ లేఖ వ్రాయడమైనది. కావున లేఅవుట్ ఖాళీ స్థలము (Open Space) ఆక్రమించుకున్న ఆక్రమణలు తప్ప మిగిలిన ఆక్రమణలో వున్న ప్లాటులు (130 - 26) మొత్తం = 104 రెగ్యులరైజేషన్ చేయుటపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.జి1-107988/11)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
ముస్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. -03-2011

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.17-03-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి

### ది.17-03-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

| | | |
|---|---|---|
| 1/39 | -- | ధృవపర్చడమైనది. |
| 2/40 | -- | రేట్లు నిర్ణయించి ప్రభుత్వము వారి అనుమతి కొరకు పంపుటకు ఆమోదించడమైనది. |
| 3/41 నుండి 5/43 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 6/44 | -- | G.O. No.166, Dt.16-2-2008 రెవిన్యూ నందలి నిబంధనల ప్రకారము చేయుటకు ఆమోదించడమైనది. |
| 7/45 | -- | ఆమోదించడమైనది. |
| 8/46 | -- | N.O.C. ఇచ్చుటకు తీర్మానించడమైనది. |
| 9/47 | -- | ఆమోదించడమైనది. |
| 10/48 | -- | C.I.P.E.T. Hyd., వారి టెక్నికల్ ఒపీనియన్ తీసుకొన్న పిదప ఇచ్చుటకు తీర్మానించడమైనది. |
| 11/49 | -- | ఆమోదించడమైనది. |
| 12/50 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 13/51 | -- | ఆమోదించడమైనది. |
| 14/52 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 15/53 మరియు 16/54 | -- | ఆమోదించడమైనది. |
| 17/55 | -- | P.P.P. పద్ధతిపై చేయుటకు ఆమోదించడమైనది. |
| 18/56 | -- | 50% ఖర్చు డోనర్ల ద్వారా సమకూర్చుకొని చేయుటకు ఆమోదించడమైనది. |
| 19/57 | -- | అంతర్జాతీయ Matchలకు కావలసిన వసతులు, అంశముల వారీగా చేయుటకు నిర్ణయించుచూ తీర్మానించడమైనది. |
| 20/58 | -- | ప్రస్తుతము పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ అభివృద్ధిపరచి తదుపరి పై వాటాను PPP భాగస్వామ్యముతో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించుటకు తీర్మానించడమైనది. |
| 21/59 | -- | ఆమోదించడమైనది. |
| 22/60 | -- | రికార్డు చేయడమైనది. |
| 23/61 | -- | ఆమోదించడమైనది. |

24/62 -- రికార్డు చేయడమైనది.

25/63 -- 26 ఆక్రమణదారులు మినహా రాష్ట్ర ప్రభుత్వము వారికి పంపుటకు తీర్మానించడమైనది.

సం./- అశోక్‌మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//